



పలువురికి 'మానవతా' సాయం

దేవరపల్లి : దేవరపల్లి మండలం కృష్ణంపాలెంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన విద్యార్థిని రాపాక రూప్నీశ్రీలక్ష్మికి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ రూ.5వేల సాయం అందించింది. అలాగే ఇదే గ్రామంలో తాడిచెట్టుపై నుంచి పడిపోయి గాయపడిన కదలి శ్రీనివాసు అనే గీత కార్మికునికి వైద్యం నిమిత్తం రూ.5వేలు సాయం అందించారు. చదువు మధ్యలో నిలిపేసిన ఆయన కుమార్తె కదలి నాగశ్రీ విద్య కూడా సహకారం అందిస్తామని తెలిపారు. సంస్థ మండల చైర్మన్ బలుసు సత్యనారాయణ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఒక కన్నీటి బొట్టునైనా ఆపడమే మానవతా సేవా సంస్థ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో మానవతా వైస్ చైర్మన్ పప్పు వెంకట రామారావు, సభ్యులు సత్యనారాయణ, సాయిరెడ్డి, రాంబాబు, సీతారామయ్య పాల్గొన్నారు. ఎంపిటిసి సభ్యులు సత్తి జగదీశ్వరెడ్డి ప్రమేయంతో ఈ ఆర్థిక సహకారం అందించారు.

అన్నదాతల పన్నుల పోటు



- పురుగు మందులు, ఎరువులపైనా జిఎస్‌టి
- నాలుగేళ్లుగా ఇదే పరిస్థితి
- ఏడాదికి రూ.90 కోట్ల మేర భారం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

అన్నదాతకూ పన్ను పోటు తప్పడం లేదు. పురుగు మందులు, ఎరువులపైనా జిఎస్‌టి వడ్డనతో వారిపై ఆర్థికభారం పెరుగుతోంది. నాలుగేళ్లుగా ఇదే పరిస్థితి కొనసాగుతోంది. ఫలితంగా ఏడాదికి రూ.90కోట్ల మేర ఆర్థిక భారం పడుతోంది. ఫలితంగా పెట్టుబడులు పెరగడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో రబీ, ఖరీఫ్ సీజన్‌లలో సుమారు 10 లక్షల ఎకరాలకు పైగా వరి సాగు జరుగుతోంది. వ్యవసాయం, అనుబంధ రంగాల్లో 50 శాతానికిపైగా ఉపాధి పొందుతున్నారు. ఇటువంటి ప్రధాన రంగంపై జిఎస్‌టి బాదుడు గోరుచుట్టుపై రోకలి పోటులా మారుతోంది. ప్రతి ఏటా రూ.90 కోట్ల మేరకు భారం పడుతోంది. వరి సాగుకు పెట్టుబడి ఖర్చులు ఏటికేడు పెరిగిపోతుండగా అందుకు అనుగుణంగా దిగుబడులు, మద్దతు ధర లభించని దుస్థితి నెలకొంది. దీంతో అన్నదాతలు ప్రతి సీజన్‌లోనూ అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఆత్మస్థైర్యం కోల్పోయి. కొందరు ఆత్మహత్యల బాట పడుతుండగా, మరికొందరు సాగుకు దూరమవుతున్నారు. వారికి అండగా ఉండాల్సిన ప్రభుత్వాలు సబ్సిడీలు ఇవ్వాల్సింది పోయి మరిన్ని పన్నులు విధిస్తూ కుంగదీస్తున్నాయి. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ పనిముట్లు, ఎరువులు, పురుగుమందులపై విధిస్తున్న జిఎస్‌టి కర్షకులను కుంగదీస్తోంది. జిల్లాలో 80 శాతం చిన్న, సన్నకారు రైతాంగమే కావడంతో వారు ఈ అదనపు భారం మోయలేక అల్లాడిపోతున్నారు.

కంద్రప్రభుత్వం 2017 నుంచి జీఎస్టీని అమల్లోకి.. తెచ్చింది. అప్పటి నుంచి క్రిమిసంహారక మందులపై 18 శాతం యంత్ర పరికరాలపై 12 నుంచి 18 శాతం జిఎస్‌టిని వసూలు చేస్తోంది. ఎరువులపై పన్నును 5 శాతానికి పరిమితం చేసి, విత్తనాలకు మాత్రం మిన పోయించి ఇచ్చింది మందులు, యంత్ర పరికరాలపై విధిస్తున్న పన్ను శాతంటే పెట్టుబడి ఖర్చులు పెరిగి పోతున్నాయని అన్నదాతలు అవేదన చెందుతున్నారు.ఇలా ప్రతిదానిపై జీఎస్టీ అంటుండటంతో రైతులకు వ్యవసాయం భారంగా మారుతోంది. పురుగు ముందుల లావాదేవీలు రూ. 100కోట్ల నుంచి. రూ.150 కోట్ల వరకూ జరుగుతుంటాయి. వ్యవసాయ ఉపకరణాలను ఏడాదికి రూ.110 కోట్ల వరకూ కొనుగోలు చేస్తుంటారు. వీటిపై కేంద్రం అధిక శాతం జిఎస్‌టిని విధించడంతో ఏడాదికి ఒక్క జిల్లాలోని రైతులకు రూ.50 కోట్లు మేర భారం పడుతోంది.

తప్పని సరి అవుతున్న ఎరువులు,పురుగుల మందుల వినియోగం

'రుతువులు కాలానుగుణంగా నడిచేవి. దానికి తగ్గట్టుగానే పంటలకు చీడ పీడల బెడద తక్కువగా ఉండేది. కాలగమనంలో రుతువులు కూడా మారడంతో రకరకాల కొత్త రెగుళ్లు, చీడపీడలు పంటలకు ఆశించడం అధికమైంది. వీటి నివారణకు అనివార్యంగా రైతులు క్రిమి సంహారక మందులను పెద్దఎత్తున విచికారీ చేయడం మొదలుపెట్టారు. పెట్టుబడి ఖర్చులు పెరగడంతోపాటు, దిగుబడుల్లో నాణ్యత లోపిస్తోంది. ఈ సమయంలో గోరు చుట్టుపై రోకటి పోటు అన్న చందంగా పన్నులు వారిని మరింత బాధిస్తోంది.గతంలో పురుగుమందులపై పన్ను నామమాత్రంగా ఉండేది. -రాష్ట్రప్రభుత్వ పరిధిలో ఉండటంతో పరిస్థితిని బట్టి వెన్ను విధించేవారు. దీంతో ధరలు తక్కువగానే ఉండేవి. అయితే కేంద్రప్రభుత్వం పురుగుమందులను కూడా జిఎస్‌టి పరిధిలోకి తీసుకెళ్లింది. పన్ను దశల వారీగా ప్రస్తుతం 18శాతానికి చేరింది. ఫలితంగా ఏటా 10 శాతం ధరలు అదనంగా పెరుగతూ ఉన్నాయి.

వ్యవసాయ రంగాన్ని మినహాయించాలని డిమాండ్

ఏటా పెట్టుబడి ఖర్చులు పెరగడం, మరో వైపు ప్రకృతి వైపరీత్యాలు, ఇంకో వైపు దిగుబడులు సరిగా రాకపోవటం వంటి కారణాలతో కర్షకులు నష్టాల పాలవుతున్నారు. దీంతో ఎక్కువశాతం మంది సాగుకు దూరమయ్యేందుకు ప్రయత్నిస్తున్నారు.

ప్రత్యామ్నాయం లేకపోవటంతో కష్టమైనా... నష్టమైనా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచించి జిఎస్‌టి పరిధి నుంచి వ్యవసాయాధారిత ఉపకరణాలను పురుగు మందులను మినహాయించాలని రైతులు, రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ప్రతిసారీ జిఎస్‌టి కౌన్సిల్ పన్నులు విధించే వస్తువులపై సమీక్ష చేస్తున్నా రైతుల వినతిని మాత్రం పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా తమ కష్టాలను పరిగణనలోకి తీ కుని వ్యవసాయ పరికరాలు, పురుగుమందులు జిఎస్‌టి నుంచి మినహాయిస్తే ఉపయుక్తంగా ఉంటుందని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.



విసి జగన్నాథరావుకు జ్ఞాపికను అందిస్తున్న నన్నయ్య యూనివర్శిటీ సిబ్బంది

విసి జగన్నాథరావుకు ఘన వీడ్కోలు

ప్రజాశక్తి - రాజానగరం

ఉద్యోగ విమరణ పొందిన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావుకు సిబ్బంది శనివారం ఘనంగా వీడ్కోలు పలికారు. శనివారం ఉద్యోగ విరమణ సభను నిర్వహించారు. యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఈ సభలో విసి మాట్లాడారు. నన్నయ విశ్వవిద్యాలయ అభివద్ధిలో భాగస్వామ్యం కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాజమహేంద్రవరం, కాకినాడ, తాడేపల్లిగూడెం ప్రాంగణ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందితో పాటు ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని అనుబంధ కళాశాలలు ఎంతో సహకరించాయని తెలిపారు. కోవిడ్ సంక్షోభంలోనూ వెబినార్లు నిర్వహించి విజ్ఞానాన్ని అందించామన్నారు. తక్కువ కాలంలో ఎక్కువ వెబినార్లు నిర్వహించినందుకు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ సొంతమయ్యాయని చెప్పారు. ఇంజనీరింగ్ కళాశాలలకు కావాల్సిన ఎఐసిటిఇ, ఐఎస్‌ఒ గుర్తింపులను తీసుకొచ్చామని తెలిపారు. విశ్వవిద్యాలయ చరిత్రలోనే తొలిసారిగా నాక్ గుర్తింపునకు ప్రయత్నించి బిప్లస్ గ్రేడ్‌ను సాధించామన్నారు. అధ్యాపకులు పబ్లికేషన్స్‌పై మరింత దృష్టిని సారించాలని చెప్పారు. టీచింగ్, రీసెర్చ్ వంటి రెండు ప్రక్రియలను అధ్యాపకులు సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. ప్రాజెక్టుల ద్వారా సంస్థ ఆర్థిక అభివద్ధికి సహకరించాలన్నారు. రాష్ట్రంలో తొలిసారిగా నన్నయ విశ్వవిద్యాలయంలో ఇంక్యూబేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి ఎంతో భవిష్యత్ ఉందన్నారు. సమష్టిగా కృషి చేస్తే విశ్వవిద్యాలయం త్వరలో మరింత ఉన్నత స్థానాలకు చేరుకుంటుందని ఆకాంక్షించారు. అనంతరం రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ మాట్లాడారు. విసి జగన్నాథరావు నాయకత్వంలో విశ్వవిద్యాలయంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. అనంతర విసిని వివిధ విభాగాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, అనుబంధ కళాశాలల సిబ్బంది పాల్గొన్నారు.

ఇన్‌ఛార్జి విసిగా ప్రసాదరాజు

ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జి విసిగా ఆచార్య జివిఆర్.ప్రసాదరాజు నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన జెఎన్‌టియుకె ఉపకులపతిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. జగన్నాథరావు ఉద్యోగ విరమణతో ప్రసాద్‌రాజుకు ఇన్‌ఛార్జి బాధ్యతలను అప్పగించారు. సోమవారం ఆయన బాధ్యతలను తీసుకోనున్నారు.

విద్యార్థుల ఉన్నతే జగన్ ఆశయం : ఎంపి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

విద్యార్థుల ఉన్నతే ముఖ్యమంత్రి జగన్ ఆశయమని ఎంపీ మార్గాని భరత్‌రామ్ అన్నారు. రాజమహేంద్రవరం రూరల్ శాటిలైట్ సిటీలో జూనియర్ కళాశాల భవనానికి ఆయన శనివారం శంకుస్థాపన చేశారు. జడ్‌పి చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, రుడా ఛైర్మన్ మేడపాటి షర్మిలారెడ్డి, వైసిపి రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎంపీ మాట్లాడారు. రూ.1.44 కోట్లతో 1.15 ఎకరాల్లో 12 తరగతి గదులతో కళాశాల భవనాన్ని నిర్మించనున్నట్టు తెలిపారు. పేద విద్యార్థులకు కార్పొరేట్ తరహా విద్యను అందించేందుకు జగన్ కృషి చేస్తున్నారన్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. కార్పొరేట్ మాఫియా చేతులకు అప్పగించేశారని తెలిపారు. వైసిపి హయాంలో నాడు-నేడుతో సర్కారు పాఠశాలల రూపురేఖలను జగన్ మార్చారన్నారు. ఈ కళాశాల మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. వచ్చే విద్యా సంవత్సరానికి కళాశాల భవన నిర్మాణం పూర్తి అవుతుందన్నారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న ఎంపి భరత్, జడ్‌పి చైర్మన్ వేణుగోపాలరావు తదితరులు

1,505 మందికి పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి - రాజానగరం

నియోకవర్గంలో 1,505 మందికి నూతనంగా పింఛన్లు పంపిణీ చేస్తున్నామని రాజానగరం ఎంఎల్ఎ జక్కంపూడి రాజా తెలిపారు. మండలంలోని జిఎస్ఎల్ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో రాజా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాజానగరం నియోజకవర్గంలో 2019కి ముందు 29వేల మందికి ఫింఛన్లు ఇస్తే వైసిపి ప్రభుత్వంలో 39 వేల మందికి పింఛన్లు ఇస్తున్నామని తెలిపారు. మూడేళ్లలో 10వేల మందికి అదనంగా పింఛన్లు అందిస్తున్నామన్నారు. పింఛన్ల కోసం గత ప్రభుత్వ హయాంలో నెలకు రూ.2.90కోట్లు ఖర్చుచేయగా, ప్రస్తుతం రూ.10.4 కోట్ల ఖర్చు చేస్తున్నామన్నారు. వీటిని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ సుభాషిణి, జడ్‌పిటిసి సభ్యులు వి.పెద్దవెంకన్న, కోరుకొండ జడ్‌పిటిసి సభ్యులు కె.నాగేశ్వరరావు, వైసిపి మండల కన్వీనర్ దూలం పెద్ద, నాయకులు ఉల్లి బుజ్జిబాబు, జి.సోమేశ్వరావు పాల్గొన్నారు.

జగన్నాథపురంలో ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి - గోపాలపురం

సంతూర్ సోప్ కంపెనీ సౌజన్యంతో ముగ్గుల పోటీలు శనివారం జగన్నాథపురంలో సాయి గణేష్ ఏజెన్సీ, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల్లో 70 మంది పాల్గొన్నారు. కె.అనురాధకు మొదటి బహుమతిగా మిక్సీ, రెండో బహుమతిగా జి.గంగాభవానికి కుక్కర్, 3వ బహుమతిగా పి.నాగలక్ష్మికి వాటర్ హీటర్ అందించారు. పోటీలో పాల్గొన్న పదిమందికి హాట్‌బ్యాక్స్, మిగిలిన వారికి సోప్, సాఫ్ట్ టచ్ కిట్లను అందించారు. ఈ కార్యక్రమంలో సంతూర్ డిస్ట్రిబ్యూటరీ సభ్యులు బి.రాంబాబు, రవి, రాము, రాంప్రసాద్, వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

సర్వే అధికారులను అడ్డుకున్న రైతులు

భూములు కాజేసేందుకు కుట్ర పన్నుతున్నారని ఆవేదన

ప్రజాశక్తి-పెరవలి

మండలంలోని మల్లేశ్వరం ఇసుక ర్యాంప్, కోనసీమ జిల్లా రావులపాలెం మండలం గోపాలపురం-2 ఇసుక ర్యాంప్ సరిహద్దుల కొలతలు నిర్వహిస్తున్న అధికారులను రైతులు, దళితులు అడ్డుకున్నారు. తమ భూములు కాజేసేందుకు ఇసుక తవ్వకందారులు కుట్ర పన్నుతున్నారని వాపోయారు. ఈ ర్యాంపు నిర్వాహకుల మధ సరిహద్దు వివాదం కారణంగా కొంత కాలంగా ర్యాంపులను నిలిపేశారు. శనివారం రెండు జిల్లాల ఆర్‌డిఒల సమక్షంలో అధికారులు సరిహద్దు కొలతలు నిర్వహించేందుకు ఉపక్రమించారు. విషయం తెలుసుకున్న స్థానిక రైతులు అక్కడికి చేరుకుని అడ్డుకున్నారు. వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన నిరుపేద ఎస్‌సి కుటుంబాలకు చెందిన 143 మందికి లంక భూములను 1971, 1991 సంవత్సరాల్లో ప్రభుత్వం డిఫామ్ పట్టాలు ఇచ్చిందన్నారు. వీటిని సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. గతేడాది 72 మంది రైతులు మొక్కజొన్న ఇతర పంటలు వేశారు. వరదల కారణంగా ఈ భూముల్లో ఇసుక మేట వేసింది. దీంతో రైతులు నిరాశ్రయులుగా మారారు. ఇసుక ఎగుమతిదారుల కన్ను ఈ భూమిపై పడిందన్నారు. వీటిని సొంతం చేసుకునేందుకు వారు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. తాత ముత్తాతల నుంచి సాగు చేస్తున్న భూమి గోపాలపురం పంచాయతీ పరిధికి వెళ్లిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇరు నియోజకవర్గాల ఎంఎల్‌ఎలతో మాట్లాడి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. రైతులతో ఆర్‌డిఒ మల్లిబాబు మాట్లాడారు. సాటిలైట్ చిత్రాల ఆధారంగా 1925లో గోదావరి నది కొలతలు ప్రకారం కొలతలు చేస్తామని తెలిపారు.



సర్వేకు వచ్చిన అధికారులను అడ్డుకుంటున్న దళిత రైతులు

గోపాలపురం భూభాగంలో ఉన్న 70 మంది మల్లేశ్వరం రైతులకు రావులపాలెం తహశీల్దార్‌తో మాట్లాడి 45 రోజుల్లో పట్టాలు ఇచ్చే విధంగా ఏర్పాటు చేస్తామన్నారు. గతంలో నది మల్లేశ్వరం వైపు ఉండగా ప్రస్తుతం గోపాలపురం వైపు కోతకు గురైందన్నారు. ప్రస్తుతం భూమి సాగు చేసే రైతుకే పట్టా ఇస్తామన్నారు. 1929లో పట్టాలు పొందిన వారికి యథావిధిగా పట్టాలు అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ ముక్కంటి, మైనింగ్ ఎడి విష్ణువర్ధనరావు, సర్వే ఎడి ఎవివిఎన్.గోపాలకృష్ణప్రభాకర్, తహశీల్దార్లు టి.రాజేశ్వరి, వివివి.సత్యనారాయణ, సిఐలు వెంకటేశ్వరరావు, రజనీకుమార్, ఎస్ఐ సూర్య భగవాన్, సర్పంచ్‌లు పట్టాభి రామారావు, శ్రీహరి, ఎస్.మోహన్‌రావు పాల్గొన్నారు.

జేగురుపాడులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

ప్రజాశక్తి - కడియం

మండలంలోని జేగురుపాడులో శనివారం టిడిపి ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉప సర్పంచ్ పాతూరి రాజేష్, రైతు నాయకులు మర్రెడ్డి రమేష్, పాలపర్తి ప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఎల్‌శ్రీ గోరంట్ల బుచ్చయ్యచౌదరి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. జగన్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ ఇచ్చినందుకు జగన్ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారన్నారు. ఈ ప్రభుత్వం వల్ల రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సామాన్యులు బతకడమే కష్టంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్, టిడిపి మండల అధ్యక్షులు వెలుగుబంటి రఘురామ్, నాయకులు అన్నందేవుల చంటి, పితాని శివరామకృష్ణ, పి.రామారావుచౌదరి, జె.కృపారావు పాల్గొన్నారు.

'తథేకం' సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-కడియం

తథేకం ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు కందుల దుర్గేష్ పేర్కొన్నారు. శనివారం మండలంలో పొట్టిలంక గ్రామంలో జనసేన పార్టీ, తథేకం ఫౌండేషన్ ఆధ్వర్యంలో వికలాంగులకు ట్రై సైకిల్స్ పంపిణీ చేశారు. దుర్గేష్ మాట్లాడుతూ వికాలంగుల పట్ల చిన్నచూపు తగదన్నారు. వారికి స్వచ్ఛంద సంస్థలు, దాతలు చేయూతను అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తథేకం ఫౌండేషన్ జిల్లా కో ఆర్డినేటర్ బి.రాజుబాబు, జెఎస్‌పి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు వెంటనే చేపట్టాలి

ప్రజాశక్తి - చాగల్లు

గృహ నిర్మాణాలను వెంటనే చేపట్టాలని తహశీల్దార్ ఎం.శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండలంలోని ఉన్నగట్ల పంచాయతీ కార్యాలయం వద్ద హౌసింగ్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా జగనన్న లేఅవుట్‌లో లబ్ధిదారులతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన స్థలాల్లో వెంటనే గృహాలను నిర్మించుకోవాలన్నారు. మండలంలో మొత్తం 23 జగనన్న లేఅవుట్లు ఉన్నాయన్నారు. లబ్ధిదారులు వెంటనే ఇళ్లను నిర్మించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ బి.రాంప్రసాద్, హౌసింగ్ ఎఇ ఏడుకొండలు, విద్యుత్ శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శి, విఆర్‌ఒ, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

కడియంలో 456 మందికి నూతన పింఛన్లు

ప్రజాశక్తి - కడియం

మండలంలో నూతనంగా మంజూరైన 456 పింఛన్లను లబ్ధిదారులకు శనివారం పంపిణీ చేశారు. ముఖ్య అతిథిలుగా జడ్‌పి ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాల్, ఎంపీ మార్గాని భరత్, రూరల్, వైసిపి రూరల్ కో-ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ తమ ప్రభుత్వం అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. గత ప్రభుత్వంలో పింఛను పొందాలంటే కాళ్లరిగేలా తిరిగినా ఫలితం దక్కేదికాదన్నారు. వైసిపి హయాంలో ఇంటి వద్దకే పింఛన్లు వస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు, మండల అధ్యక్షులు వై.స్టాలిన్, నాయకులు ఈలి గోపాలం, భీమిరెడ్డి నాగేంద్ర, ఎంపిడిఓ రత్న కుమారి, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



సావిత్రిబాయిపూలే ఆశయాలు ఆదర్శనీయం

ప్రజాశక్తి - కడియం

సావిత్రిబాయిపూలే ఆశయాలు ఆదర్శనీయమని ఎంఇఒ వి.లజపతిరాయ్ పేర్కొన్నారు. యుటిఎఫ్ ఆధ్వర్యంలో శనివారం వేమగిరి ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయిపూలే జయంతి వారోత్సవాలు జరిగాయి. యుటిఎఫ్ మహిళా విభాగం బాధ్యులు ఎం.వనజ, ఎస్.అనిత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి ఇవివిఎస్ఆర్.ప్రసాద్ పాల్గొన్నారు. యుటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డిఎవి.ఆనంద్‌కుమార్, ఆకుల వీర్రాజు ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ చిలుకూరి శ్రీనివాసరావు, హెచ్ఎం పల్లి రాజు, యుటిఎఫ్ మండల గౌరవాధ్యక్షులు భీమయ్య, నాయకులు ఎస్.బాలాజీ, పి.సత్యనారాయణ, హనుమంతరావు, బి.అబ్బాయి, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కల్వర్టు పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - నిడదవోలు

పట్టణంలోని 15వ వార్డులో 10వ సచివాలయం వద్ద కల్వర్ట్ పనులకు మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సమస్య పరిష్కారంపై ఎంఎల్ఎ శ్రీనివాస్‌నాయుడుకు ధన్యవాదాలు తలెఇపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎం.నాగమణి, వార్డ్ కన్వీనర్లు నాని, కోడి కుమారి, కమిషనర్ పద్మావతి, వైస్ ఛైర్మన్ బాలరాజు, యూత్ ప్రెసిడెంట్ గోపిరెడ్డి శ్రీనివాస్, కౌన్సిలర్ చిలకల శారద, ఎఇ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరరావు కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి - నిడదవోలు

సతీ వియోగంతో బాదపడుతున్న పట్టణానికి చెందిన వల్లూరి వెంకటేశ్వరరావును టిడిపి నాయకులు శనివారం పరామర్శించారు. ఆయన భార్య ఇటీవలే మరణించారు. ఈ సందర్భంగా టిడిపి నియోజక వర్గ నాయకులు కుందుల వీరవెంకటసత్యనారాయణ పరామర్శించి ఓదార్చారు. సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు, కార్యకర్తలు, సమిశ్రగూడెం గ్రామ టిడిపి అధ్యక్షులు మద్దుకూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రోగుల కోసం కంట్రోల్‌రూమ్ ఏర్పాటు

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్

ఆసుపత్రికి వచ్చే రోగులు సౌకర్యార్థం కొవ్వూరు ఆర్‌డిఒ కార్యాలయంలో 9440295493 నెంబర్‌తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని ఆర్‌డిఒ ఎస్.మల్లిబాబు శనివారం తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు దీన్ని అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స కోంస వచ్చే ప్రజలకు ఏవైనా ఇబ్బందులు కలిగినా కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయొచ్చన్నారు. దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జూదాలు వద్దు... సంప్రదాయ క్రీడలే ముద్దు

ప్రజాశక్తి - చాగల్లు

జూదాలు వద్దు సంప్రదాయ క్రీడలే ముద్దు అని ఎస్ఐ రమేష్ అన్నారు. ఉన్నగట్లలో తహశీల్దార్ ఎం.శ్రీనివాసరావు, ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో జూదాల నివారణపై సమావేశం శనివారం జరిగింది. ఎస్ఐ మాట్లాడుతూ మాట్లాడుతూ సంక్రాంతి పేరుతలో జూదాలు నిర్వహించడం చట్ట విరుద్ధమన్నారు. ఎవరూ జూదాల వైపు మరలకుండా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మట్టా వెంకట్రావు ఎంపిటిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ నరేంద్రబాబుకు సత్కారం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన తాడిపర్రు సర్పంచ్ కె.నరేంద్రబాబును శనివారం గ్రామ పెద్దలు, అభిమానులు ఘనంగా సత్కరించారు. తొలుత కేకును కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో జి.చిన్నారావు, వి.వీరవెంకటసత్యనారాయణ, ఎన్.రమేష్, జి.సత్యనారాయణ, ఎం.సత్యనారాయణ, జె.వీరభద్రం, జె.వినయ్, ఎ.రాము, హరిదాసు సతీష్, డి.వినాయకుడు, పి.కృష్ణ, జి.వెంకటేశ్వరరావు, వి.అప్పారావు, సర్పంచులు, సేవా సంస్థల నాయకులు పాల్గొన్నారు.

భూ రీసర్వే పనుల పరిశీలన

ప్రజాశక్తి - గోకవరం

మండలంలోని రంపయర్రంపాలెం పంచాయతీ పరిధిలో జరుగుతున్న భూ రీసర్వే పనులను రాజమహేంద్రవరం ఆర్‌డిఒ చైత్రవర్షిణి శనివారం పరిశీలించారు. పెంటపల్లిలో జరుగుతున్న రీసర్వే పనుల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ శ్రీరాములు, భూ రీ సర్వే తహశీల్దార్ సిబ్బంది పాల్గొన్నారు.

నైతికతను పెంపొందించడమే ఐవైఎం లక్ష్యం

ప్రజాశక్తి - గోపాలపురం

చెడు వ్యసనాలకు బానిసలు కాకుండ యువకుల్లో నైతికతను పెంపొందించి నవ సమాజ నిర్మాణంలో భాగస్వాములు చేయడమే ఐడియల్ యూత్ మూమెంట్ లక్ష్యం అని గోపాలపురం యూనిట్ అధ్యక్షులు అబ్దుల్ రెహ్మాన్, జనబ్ ఫారుక్ అన్నారు. శనివారం స్థానిక జామియా మస్జిద్‌లో జనవరిలో నిర్వహిస్తున్నా స్టేట్ కాన్ఫరెన్స్ లోగోను సభ్యులు అవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 28, 29 తేదీల్లో విశ్వాసం, ప్రగతి, ఆత్మగౌరవం నినాదంతో రాష్ట్ర స్థాయి సదస్సును నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ఐవైఎంతో కలిసి నైతిక సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సభ్యులు అబ్దుల్ రెహ్మాన్, బడే బాబు, ఇస్మాయిల్ ఖాన్, ఇస్ హాఖ్, హబీబుల్లాహ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఉదయ్‌భాస్కర్‌కు ఎంపీ నివాళి

ప్రజాశక్తి - ధవళేశ్వరం

ధవళేశ్వరం వైసిపి నాయకులు డాక్టర్ చొల్లంగి సత్యగిరి తండ్రి ఉదయ్ భాస్కర్‌కు ఎంపీ మార్గాని భరత్‌రామ్ నివాళులర్పించారు. ఆయన శనివారం మృతి చెందారు. ఆయన భౌతికకాయాన్ని ఎంపీ మార్గాని సందర్శించారు. పూలమాల వేసి నివాళుర్పించారు. ఆయన మృతికి సంతాపాన్ని తెలిపారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట వైసిపి రాజమహేంద్రవరం రూరల్ కో-ఆర్డినేటర్ చందన నాగేశ్వరరావు, జడ్‌పి చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, నాయకులు సిహెచ్.చిన్న, విప్పర్తి ఫణి, గోలి దేవకుమార్, ప్రసాదుల శ్రీనివాసు తదితరులు ఉన్నారు.

వజీర్ కుటుంబానికి నాయకుల పరామర్శ

నిడదవోలు : పితృ వియోగంతో బాధపడుతున్న వక్ఫ్ బోర్డు జిల్లా వైస్ ప్రెసిడెంట్ షేక్ వజీర్, ఆయన సోదరుడు వైసిపి నాయకులు షేక్ జకీర్ కుటుంబాలను వైసిపి నాయకులు శనివారం పరామర్శించారు. సానుభూతిని వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో వైసిపి పట్టణ అధ్యక్షుడు మద్దిపాటి ఫణీంద్ర, మున్సిపల్ మాజీ ఇన్‌ఛార్జి ఛైర్మన్ పెంటపాటి ప్రసాద్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ గంగుల వెంకటలక్ష్మి, కౌన్సిలర్లు మద్దిపాటి నాగశ్రీ, దాకే అనిల్, గంగుల గోపీ యాదవ్ తదితరులు ఉన్నారు



దీక్షల్లో కూర్చున్న ఎంఎల్ఎ అశోక్, మద్దతుదారులు

కొనసాగుతున్న ఎంఎల్ఎ గొల్లపల్లి నిరవధిక దీక్ష

- ప్రశాంతంగా యానాం బంద్...

ప్రజాశక్తి -యానాం

యానాం ప్రజల సమస్యల పరిష్కారం కోరుతూ యానాం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ చేపట్టిన నిరవధిక ధీక్ష రెండవ రోజైన శనివారం కూడా కొనసాగింది. ఆయనకు మద్దతుగా అధికసంఖ్యలో మహిళలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు దీక్షలో పాల్గొన్నారు. జిల్లాకు చెందిన పలువురు నాయకులు, దీక్షా శిబిరంలో ఎమ్మెల్యే గొల్లపల్లిని కలిసి తమ సంఘీభావం తెలిపారు. ప్రధానంగా ఏపీ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, జనసేన పార్టీ వీరమహిళ రాష్ట్ర కో ఆర్డినేటర్ డాక్టర్ మానస, తాళ్లరేవు మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు టిళ్లపూడి నాగేశ్వరరావు తదితర నాయకులు, ప్రజాప్రతినిధులు, గొల్లపల్లికి సంఘీభావం తెలిపారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మాట్లాడుతూ ఎమ్మెల్యే గొల్లపల్లి సూచించిన న్యాయమైన డిమాండ్లను పుదుచ్చేరి ప్రభుత్వం పరిష్కరించేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రెండవరోజు ధీక్ష ను ఉద్దేశించి ఎమ్మెల్యే గొల్లపల్లి మాట్లాడుతూ ప్రభుత్వం తాను పేర్కొన్న సమస్యలను పరిష్కరించేవరకూ ధీక్ష విరమించేది లేదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి ఎన్.రంగస్వామి సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారని అయితే ఇచ్చిన హామీని నెరవేర్చాలన్నారు. గొల్లపల్లి అభిమాన సంఘం ఇచ్చిన పిలుపు మేరకు బంద్ యానాంలో ప్రశాంతంగా జరిగింది. వ్యాపారస్థులు, పలు సంస్థలు స్వచ్ఛందంగా షాపులు మూసివేశారు. యానాం ఎస్పి రఘునాయగం, సీఐ గూటం శివగణేష్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



బాలలు తయారు చేసిన వస్తువులను పరిశీలిస్తున్న అదనపు జూనియర్ సివిల్ జడ్జి హర్షవర్ధన్

చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకోవడం ద్వారానే పూర్తిస్థాయిలో న్యాయం పొందగలుగుతారని అదనపు జూనియర్ సివిల్ జడ్జి హర్షవర్ధన్ విద్యార్థులకు సూచించారు. మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి వై.బెన్నయ్య నాయుడు ఆదేశాల మేరకు శనివారం పెద్దాపురం మండలం పులిమేరులోని శాంతివర్ధన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఆయన అధ్యక్షత వహించి విద్యార్థులకు పలు చట్టాలపె వివరించారు. అనంతరం తరగతి గదులను, పాఠశాల పరిసరాలను, విద్యార్థులు రూపొందించిన వివిధ వస్తువులను పరిశీలించారు. ప్రత్యేక అవసరాల పిల్లలకు అవసరమైన ప్రత్యేక విద్యను బోధించడంతోపాటు వారి జీవనోపాధికి ఉపయోగపడే పలు రకాల క్రాఫ్ట్ నైపుణ్యతతో తయారు చేసేలా వారిని తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. అనంతరం లూయి బ్రెయిలీ జన్మదినం పురస్కరించుకుని అంధ విద్యార్థులకు స్టిక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు కందుల వెంకటచలం, ఎ.ప్రభూజి, మడికి రాంబాబు, ఆర్ కామేశ్వరరావు, ఎస్ విశాలాక్షి, పారా లీగల్ వాలంటీర్లు నూతలపాటి అప్పలకొండ, కె నానిబాబు, పాఠశాల డైరెక్టర్ రాయవరపు వీరబాబు, ప్రిన్సిపాల్ ఆర్.సత్యవేణి, ఎఎ. వేణుగోపాల్, ఎంఎల్ఎస్‌సి స్టాఫ్ శ్రీనివాస్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఉత్తమ ర్యాంక్ లక్ష్యం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

స్వచ్ఛ సర్వేక్షన్‌లో ఉత్తమ ర్యాంక్ సాధించే దిశగా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు కోరారు. స్థానిక స్మార్ట్‌సిటీ కార్యాలయంలో స్వచ్ఛ సర్వేక్షన్‌పై ప్రజారోగ్య విభాగం, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. శానిటరీ, ఎమినిటి, ప్లానింగ్ సెక్రటరీలతోపాటు పలువురు ఏఈలు, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏడీసీ నాగనరసింహారావు మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ దేశవ్యాప్త పోటీలో గత ఏడాది 101వ ర్యాంక్ సాధించామని, ఈ ఏడాది మరింత మెరుగైన ర్యాంక్ వచ్చేలా పని చేయా లన్నారు. ఇందుకోసం ప్రజారోగ్య, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాలు సమన్వయంతో ప్రణాళికా బద్ధంగా కృషి చేయాలని సూచిం చారు. ముఖ్యంగా ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలను అందించడంతోపాటు, క్లీన్ కాకినాడగా ఉండేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిఈ మాధవీ, నగరపాలక సంస్థ ఆరోగ్యాధికారి డాక్టర్ ఫద్వీచరణ్, సిబ్బంది పాల్గొన్నారు.



చెలరేగిన జిఒ 1.. మంటలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

సభలు, సమావేశాలు, రోడ్‌షోలపై నిర్బంధాన్ని విధిస్తూ ప్రభుత్వం తీసుకొచ్చిన జిఒ 1పై విపక్షాలు భగ్గుమంటున్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే ఈ జిఒపై వామపక్షాలు భగ్గుమంటున్నాయి. ప్రతిపక్ష పార్టీలు సభలు, సమావేశాలు నిర్వహించేందుకు అనుమతులను మరింత కఠినతరం చేస్తూ ఇచ్చిన జిఒ రాజ్యాంగ విరుద్ధమంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ జిఒపై అధికార పార్టీ చెబుతున్న కారణాలు సహేతుకంగా లేవని ప్రజాస్వామ్య వాదులు మండిపడుతున్నారు. మరో వైపు ఈ జిఒ విడుదలైన రోజునే రాజమహేంద్రవరంలో ముఖ్యమంత్రి పర్యటన జరగడం పలు విమర్శలకు దారి తీసింది. ఉద్యోగులు, కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం, హక్కుల సాధన కోసం చేస్తున్న ఉద్యమాలపై రాష్ట్ర ప్రభుత్వం పోలీసులు సహకారంతో అణచివేసేందుకు ప్రయత్నాలు చేయడం తెలిసిందే. తాజాగా గత వారంలో భీమరవంలో జరిగిన సిఐటియు రాష్ట్ర మహాసభలకు సైతం జిల్లా నుంచి సిఐటియు ప్రతినిధులు వెళ్లకూడదంటూ పోలీసులు షరతులు విధించారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు సభలో జరిగిన ప్రమాదాలను సాకుగా చూపిస్తూ విడుదల చేసిన జిఒపై రాజకీయ ప్రముఖులంతా ముక్తకంఠంతో ఖండించారు. సిపిఎం, సిపిఐ, ఇతరవామపక్షాలు ఐక్యమై జిఒ ప్రతులను దహనం చేసి నిరసనను తెలియజేశాయి.

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటన జిల్లా ప్రజలను నిరాశ పర్చింది. వైఎస్ఆర్ పెన్షన్ కానుక పెంపు కార్యక్రమంలో భాగంగా తూర్పుగోదావరి జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరంలతీ నెల 3న సభ నిర్వహించిన విషయం విధితమే. ప్రజలను సభకు తరలించేందుకు స్థానిక నాయకులు చెమటోడ్చారు. ఇదిలా ఉండగా ఈ సభ కోసం ఆర్‌టిసి బస్సులు వినియోగించడం, రాజమహేంద్రవరంలో సాయంత్రం వరకూ ట్రాఫిక్ ఆంక్షలు విధించడంతో రోజు వారీ ప్రయాణికులు, నగర వాసులకు ఇబ్బందులు తప్పలేదు. ఈ కార్యక్రమంలో ముఖ్యంత్రి ప్రసంగం ఆద్యంతం ఆత్మస్తుతి- పరనిందకే పరిమితమైంది. తమ పార్టీ చేపడుతున్న కార్యక్ర మాలను వల్లె వేయడంతో పాటు ప్రధాన ప్రతిపక్షమైన టిడిపి అధినేత నారా చంద్రబాబుపై విమర్శల వర్షం కురిపించారు. ఈ సభను విజయవంతం చేసేందుకు జిల్లాలోని వైసిపి నాయకులతో పాటు, అధికారులు సైతం మమేకవటం పలు విమర్శలకు దారి తీసింది. అధికార పార్టీ కార్యకర్తల్లా పని చేశారనే ఆరోపణలు మూటగట్టుకున్నారు. మరో వైపు ఉమ్మడి జిల్లాల దీర్ఘకాలికంగా అనేక అభివృద్ధి పనులు నిధులు లేక పురోగతి కరువైంది. జిల్లాల పునర్విబజన అనంతరం కొన్ని శాఖలకు కేటాయించిన కార్యాలయాల్లో కనీస సౌకర్యాలు లేవు. దీంతో ఉద్యోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో జరిగిన ముఖ్యమంత్రి పర్యటనలో సానుకూల ప్రకటన చేస్తారని అంతా ఆశించారు. ఆ ఆశలన్నీ అడియాశలు చేసేలా ముఖ్యమంత్రి పర్యటన ముగిసింది.

పండుగ ప్రయాణం మరింత ప్రియం

సందట్లో సడేమియా అన్నట్టుగా పండుగల రద్దీ పేరుతో ప్రయివేటు బస్ ట్రావెల్స్ టికెట్ల ధరలు అమాంతంగా పెంచేయటంతో ప్రయాణికుల్లో ఆందోళన వ్యక్తవమవుతోంది. సంక్రాంతి పండుగ నేపథ్యంలో ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన వారు జిల్లాకు తిరిగి వచ్చేందుకు ఆసక్తి చూపించడం పరిపాటి. అయితే ప్రజల అవసరాన్ని అవకాశంగా మార్చుకునేందుకు అడ్డగోలు వసూళ్లకు ప్రయివేటు ఆపరేటర్లు తెరలేపారు. ఈ నేపథ్యంలో నలుగురు సభ్యులున్న ఓ కుటుంబం హైద్రాబాద్ నుంచి జిల్లాకు వచ్చేందుకు అక్షరాలా రూ.5వేలు అదనపు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఇప్పటికైనా జోక్యం చేసుకుని ఈ దోపిడీకి అడ్డుకట్ట వేయాల్సిన సమయం ఆసన్నమైంది. యితే పండుగ నేపథ్యంలో ఎపిఎస్ ఆర్‌టిసి స్పెషల్ బస్సులు అందుబాటులోకి తెచ్చింది. ప్రతి ఏటా 50 శాతం అదనపు ఛార్జీ వసూళు చేస్తున్న విషయం విధితమే. ఈ ఏడాది సాధారణ ఛార్జీలనే అమలు చేయటంతో ప్రయాణికుల్లో హర్షం వ్యక్తమవుతోంది. ప్రభుత్వ రంగ ప్రాధాన్యతకు ఆర్‌టిసి దర్పణం పట్టింది.

కోడి పందేలకు బరులు సిద్ధం

జూదాలను నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవంటూ ఓ పక్క పోలీసు శాఖ ప్రకటనలు గుప్పిస్తున్నా... జూదరులు మాత్రం వారి పని చేసుకుంటూ పోతున్నారు. కోనసీమలో ఇప్పటికే కోడి పందేలకు బరులను సిద్ధం చేసే పనిలో వారు నిమగ్నమయ్యారు. గతంలో నిర్వహించిన ప్రాంతాల్లో కాకుండా కొత్త ప్రాంతాలను బరుల కోసం సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే కొన్ని చోట్ల పొలాలను చదును చేసిన దాఖలాలు కనిపిస్తున్నాయి. మరికొన్ని చోట్ల బరుల నిర్వహణకు వేలం పాటలు సైతం ఊపందుకున్నారు. ఇందులో అధికార పార్టీకి చెందిన రాజకీయ పెద్దలే కీలకంగా పనిచేస్తున్నారనే విమర్శలు విన్పిస్తున్నాయి. వీటిని ఏ మేరకు అధికారులు అడ్డుకుంటారో చూడాల్సి ఉంది.

కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలి

ప్రజాశక్తి - యానాం

రుంగ్త ఇరిగేషన్ లిమిటెడ్ యానాం బీచ్ రోడ్‌లో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా కార్యదర్శి గుదే దుర్గాప్రసాద్ ప్రతినిధిగా హాజరయి కార్మికులు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రుంగ్త ఇరిగేషన్ లిమిటెడ్ యానాం ఆడవిపొలం ఉన్న పరిశ్రమలో సుమారు 100 మంది వరకు పనిచేస్తున్నారు. 20 ఏళ్ల సర్వీస్ ఉన్నప్పటికీ కార్మికుల జీతాలు మాత్రం అంతంతమాత్రంగానే ఇస్తున్నారు. ప్రస్తుతం నిత్యవసర వస్తువుల ధరలు పెట్రోల్, డీజిల్, గ్యాస్, నూనె, పప్పు, చింతపండు ఇతర నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశం అంటుతున్నాయి. ఇవి కాక విద్య, వైద్యం సామాన్య ప్రజానీకానికి అందనంత ఎత్తులో ఉండటం వలన కార్మికుల పిల్లలకు మెరుగైన వైద్యం, విద్య అందించలేని పరిస్థితి. కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనం సుప్రీం కోర్టు తీర్పు ప్రకారంగా కనీస వేతనం రూ.26 వేలు ఉండాలని చెప్పినప్పటికీ అమలు కావడం లేదు. 2017 సంవత్సరం నుండి ఇంక్రిమెంట్, బోనస్ కార్మికులు తగ్గించి ఇస్తున్నారు. ఒకపక్క విపరీతంగా ధరలు పెరుగుతుంటే ఇంక్రిమెంట్ బోనస్ పెంచవలసింది పోయి తగ్గించి ఇవ్వడం బాధాకరమని అన్నారు.. 2020 కరోనా సమయంలో ఎవరింటికి వాళ్లు పరిమితమై ఉన్న పరిస్థితిలో రుంగ్త పరిశ్రమ కార్మికులందరూ ఫ్యాక్టరీలో పని చేసి ఫ్యాక్టరీ అభివద్ధి కోసం కషి చేశారన్నారు. ఫ్యాక్టరీ బాగుంటే కార్మికుల జీవితాలు బాగుంటాయని ఈరోజు కాకపోయినా రేపు అయిన జీతాలు పెరుగుతాయి, కనీస అవసరాలు తీరుతాయని ఉద్దేశంతో కష్టాన్ని ఇష్టంగా మార్చుకుని కార్మికులు పని చేస్తుంటే యాజమాన్యం కార్మికులకు రావలసిన బెనిఫిట్స్ ఇవ్వడం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్యాక్టరీలో నూతనంగా జాయిన్ అయిన కార్మికుల వద్ద నుండి రూ.పది వేలు ముందస్తు కట్టించుకుని మూడు సంవత్సరాల వరకు ఆ కార్మికుడికి ఎటువంటి బెనిఫిట్స్ లేకుండా యాజమాన్యం తొక్కిపట్టి పని చేయించుకుని ఈ మూడు సంవత్సరాల్లో ఆ కార్మికుడు ఏం జరిగినా ఫ్యాక్టరీ యాజమాన్యం పట్టించుకొక పోవడం దారుణం అన్నారు. ఇటువంటి సమయంలో కార్మికులు ఐక్యంగా పోరాడి హక్కులు సాధించుకోవాలన్నారు. పోరాడే కార్మికులకు సీఐటీయూ అండగా ఉట్టుంన్నారు. సమావేశంలో సిహెచ్‌విఎస్ సూర్యనారాయణ, యు.నాగేశ్వర రావు, ఐ. మధుబాబు, ఎస్.మనోజ్ కుమార్, ఎస్ సోమరాజు, పి శ్రీనివాసరావు, వీ. రాజశేఖర్, కె.దొరబాబు, కె.గణేష్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న దుర్గాప్రసాద్

విద్యార్థుల ప్రవర్తనపై నిఘా ఉంచండి

ప్రజాశక్తి- రౌతులపూడి

ప్రతి విద్యార్థి నైతిక విలువలతో ఉజ్వల భవిష్యత్తు వైపు అడుగులు వేసేలా కళాశాలలో అధ్యాపకులు కృషి చేయాలని ప్రత్తిపాడు సిఐ కిషోర్ బాబు అన్నారు మండల కేంద్రమైన రౌతులపూడి విజేత జూనియర్ కళాశాలలో అన్నవరం ఎస్ఐ శోభన్ కుమార్ అధ్యక్షతన విద్యార్థులతో శనివారం సమావేశమయ్యారు ఏ ఆసాంఘిక కార్యకలాపాలకు ఆకర్షితులు కాకుండా చైతన్య పరచాలన్నారు ర్యాగింగ్‌కు పాల్పడడం వ్యసనాల బారిన పడటం వంటి చర్యలకు దూరంగా ఉండేలా చూడాలని పిలుపునిచ్చారు. ప్రవర్తన సరిగ్గా లేని విద్యార్థులను గుర్తించి కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు.

నాటికల పోటీలను జయప్రదం చేయండి

- జడ్‌పి డిప్యూట సిఇఒ రమణారెడ్డి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

స్నేహ ఆర్ట్స్ నాటక పరిషత్ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం చంద్రమాంపల్లి(దివిలి) గ్రామంలో ఈ నెల 24 నుంచి మూడు రోజులపాటు నిర్వహించనున్న ఉభయ తెలుగు రాష్ట్రాల చతుర్థ నాటికల పోటీలను విజయ వంతం చేయాలని జడ్‌పి డిప్యూటీ సీఈవో రమణారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శనివారం పరిషత్ కార్యాలయంలోని డిప్యూటీ సీఈవో చాంబర్ వద్ద పరిషత్ అధ్యక్షుడు జి.రాజా ఆధ్వర్యంలో బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సంక్రాంతి పురస్కరించుకుని ప్రతి ఏటా ఉభయ తెలుగు రాష్ట్రాల నాటిక పోటీలు నిర్వహిస్తున్నామని, ఈ సంవత్సరం కూడా కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మూడు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఎనిమిది మంది పరిషత్ సంస్థలు ఈ పోటీలో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్, చంద్రమాంపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రహదారికి మరమ్మతులు చేపట్టాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్లరేవు ఆర్ అండ్ బి రహదారికి మరమ్మతులు చేపట్టాలని తాళ్ళరేవు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎంఎల్ఎ పొన్నాడ సతీష్ కుమార్ కు విజ్ఞప్తి చేశారు. తాళ్లరేవు చెరువుగట్టు సెంటర్లో మెయిన్ రోడ్డు, సినిమా హాల్ సెంటర్‌లో మెయిన్ రోడ్డు, కోరంగి పంచాయతీ సీతారాంపురం అంబేద్కర్ విగ్రహం వద్ద, ప్రతాప్ నగర్ సెంటర్లో రహదారికి భారీ గుంతలు పడ్డా యన్నారు. దీనివల్ల వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుంతలను పూడ్చి మరమ్మతులు చేపట్టాలని వారు కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టేకుమూడి ఈశ్వరరావు, దుప్పి అదృష్టదీపుడు, ఎం.తణుకు రాజు, సిహెచ్. వెంకటలక్ష్మి, బీర వెంకటేశ్వరరావు, తవిటికి ఆదిలక్ష్మి పాల్గొన్నారు.



ఎంఎల్ఎ పొన్నాడతో మాట్లాడుతున్న టేకుమూడి

బోధనలో వినూత్న పద్ధతులు అవసరం

- జెఎన్‌టియు విసి ప్రసాదరాజు

ప్రజాశక్తి - కాకినాడ

ప్రస్తుత సాంకేతిక యుగంలో విద్యార్థులు మెరుగైన ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే అధ్యాపకులు బోధనలో వినూత్న పద్ధతులను అవలంభించాల్సిన ఆవశ్యకత ఉందని జేఎన్టీయూకే ఉపకులపతి జీవిఆర్ ప్రసాద్ రాజు సూచించారు.
జెఎన్టియుకె ప్రాంగణంలో ఈ నెల 4వ తేదీ నుండి 7వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి (ఏపిఎస్‌సిహెచ్) నేతత్వంలో కామన్వెల్త్ ఎడ్యుకేషనల్ మీడియా సెంటర్ ఫర్ ఆసియా సహకారంతో జెఎన్టి యుకె ఫ్యాకల్టీ డెవలప్మెంట్ సెంటర్ (ఎఫెసి) ఆధ్వర్యంలో 21వ శతాబ్దపు నైపుణ్యాలు, బోధనా పద్ధతులు అనే అంశంపై నిర్వహిస్తున్న ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్‌పి) శనివారంతో ముగిసింది. జెఎన్‌టియుకె సెనేట్ హాలులో శనివారం సాయంత్రం నిర్వహించిన ముగింపోత్సవ కార్యక్ర మానికి ఉపకులపతి ప్రసాదరాజు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. గౌరవ అతిథులుగా రెక్టార్ కెవి. రమణ, రిజిస్ట్రార్ ఎల్.సుమలత, ఓఎస్‌టి డి.కోటేశ్వరరావులు హాజరయ్యారు. ఎఫ్‌ఎసి డైరెక్టర్ పి.సుబ్బారావు ఛైర్మన్ గాను, ఇంక్యుబేషన్ సెంటర్ అండ్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఇన్చార్జి డైరెక్టర్ కె.వెంకటరెడ్డి కన్వీనర్‌గా, యుసిఇకె ఈసిఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ పి.పుష్పలత కో-ఆర్డినేటర్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాదరాజు మాట్లాడుతూ నాలుగు రోజుల పాటు జరిగిన ఈ వర్క్ షాప్ ను సద్వినియోగపర్చుకున్న అధ్యాపకులను ఆయన అభినందించారు వర్క్ షాప్ లో పాల్గొన్న అధ్యాపకులకు అతిథులు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. అనంతరం రీసోర్సుర్సన్‌గా వ్యవహరించిన బెంగుళూరులోని కామన్వెల్త్ ఎడ్యుకేషనల్ మీడియా సెంటర్ ఫర్ ఆసియా ప్రతినిధి ఎస్.దినకర్రెడ్డిని వీసీ ప్రసాదరాజు, అతిథులు శాలువా, మెమెంటోలతో సత్కరించారు. కార్యక్రమంలో జెఎన్టియుకె డైరెక్టర్లు, స్పెషల్ ఆఫీసర్లు, ఏపిఎస్‌సి సిహెచ్ నుండి ఎల్లారెడ్డి, శ్రీనివాస్, యుసిఇకె విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

చెముడులంకలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చెముడులంకలో నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి బండారు సత్యానందరావు పిలుపు మేరకు ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం శనివారం సాయంత్రం ఆపార్టీ శ్రేణులు నిర్వహించారు. ర్యాలీగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆ పార్టీ నేతలు నాగిరెడ్డి వెంకటరత్నం, ఈదల సత్తిబాబు, కొత్తపల్లి రాంబాబు, దవులూరి శ్రీను, శిరంగుల సతీష్, పాలూరి వీరన్న, ఎర్రంశెట్టి శివ, షేక్ సువాన్ సాహెబ్, తదితరులు పాల్గొన్నారు. **కాట్రేనికోన** గ్రామ పంచాయతీ పరిధిలోని కంచువారి పేట, వెంకమ్మ చెరువు, రామాలయం వీధి తదితర గ్రామాలలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్య క్రమం లో ముఖ్య అతిథిగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగిడి నాగేశ్వర రావు, మండల పార్టీ అధ్యక్షులు నడింపల్లి సుబ్బరాజు హాజరయ్యారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్య లు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇసుకపట్ల వెంకటేశ్వరరావు, చేకూరిరాజా, విత్తనాల బుజ్జి, కముజు లక్ష్మీ రమణారావు, జనిపల్లి సోమన్న, బీర అంబేద్కర్, జొన్నాడ రాజా రావు, పిఎస్ఎన్.రాజు తదితర టిడిపి నాయకులు, కార్యకర్త లు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు

రక్తహీనతపై అవగాహన

ప్రజాశక్తి-అమలాపురం(అల్లవరం)

అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి అధ్యక్షతన ఐసిడిఎస్, ఆరోగ్యశాఖ అధికారుల ఆధ్వర్యంలో రక్తహీనతపై అవగాహన కల్పించారు. సర్పంచ్ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు రక్తహీనతకు గురికాకుండా ఆహారంతో ఆకుకూరలు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రం నుంచి అందే వైఎస్ఆర్ పోషణ కిట్లు ఒక పూట భోజనం గుడ్లు పాలు మొదలగునవి సద్వినియోగం చేసుకోవాలన్నారు. రక్తహీనత రాకుండా కిశోర బాలికల దశ నుంచే జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వారానికి ఒక ఐరన్ మాత్ర వేసుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి సింగంపల్లి దుర్గా శ్రీను, పాలకవర్గ సభ్యులు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వై. విజయభారతి, అంగనవాడీ టీచర్లు, హెల్త్ అసిస్టెంట్ బ్రహ్మానందం, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్ఎం ఆశా వర్కర్లు, సచివాలయ మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సర్పంచ్ విజయలక్ష్మి



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రవీణ్‌కుమార్

'వికాస్'లో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-ముమ్మిడివరం

ముమ్మిడివరం వికాస్ ఒకేషనల్ కాలేజీలో సంక్రాంతి సంబరాలు విద్యార్థులు ఉత్సాహంగా జరుపుకున్నారు విద్యార్థులకు కబడ్డీ, కోకో, వాలీబాల్, ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముఖ్యంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి గొబ్బెమ్మలు పెట్టే లక్ష్మీదేవి పూజ చేశారు. విద్యార్థులంతా ఉల్లాసంగా సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర పంచాయతీ ఛైర్మన్ కె.ప్రవీణ్ కుమార్, వైస్ ఛైర్మన్ నారాయణ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. కళాశాల డైరెక్టర్ ఎ.బుజ్జి దొర, ప్రిన్సిపల్ ఎన్.సత్యనారాయణ, అధ్యాపకులు పాల్గొన్నారు .

భీమేశ్వరుని దర్శించుకున్న ఎస్‌పి

ప్రజాశక్తి-రామచంద్రపురం

ద్రాక్షారామ భీమేశ్వర స్వామిని శనివారం డాక్టర్ బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్‌పి సిహెచ్.సుధీర్ కుమార్‌రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించు కున్నారు. ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలి కారు. పూజ లు అనంతరం వేదపండితుల ఆశీర్వచనాలు తీసుకున్నారు.



ఆలయంలో ఎస్‌పి దంపతులు

సుస్థిర అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక

ప్రజాశక్తి-కాట్రేనికోన

సుస్థిర అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించుకోవాలని ముఖ్య ప్రణాళికాధికారి పి. వెంకటేశ్వరులు కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయములో శనివారం లక్ష్యాల సాధనపై కార్యదర్శులు, ఎఎన్ఎంలు, డిజిటల్ అసిస్టెంట్స్, వెల్ఫేర్ అసిస్టెంట్లకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో మండల అబివృద్ధి అధికారి కె.కామేశ్వరరావు, డివిజినల్ ఉప గణాంకాధికారి ఎ.ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుని అదృశ్యంపై కేసు

ప్రజాశక్తి-మండపేట

స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్లో వృద్ధుని అదృశ్యంపై శనివారం కేసు నమోదైంది. పట్టణ పోలీసులు తెలిపిన వివరాలివి.. స్థానిక ఆరో వార్డుకు చెందిన లోకనాదం వీరభద్రరావు గత ఏడాది డిసెంబర్ 14న తెల్లవారుజామున ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. అతనికి మద్యం అలవాటు ఉన్న నేపథ్యంలో గతంలోనూ ఇలాగే వెళ్లి తిరిగి వచ్చాడని, అయితే నేటికీ రాకపోవడంతో బంధువులు, చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. అతని భార్య సావిత్రి ఫిర్యాదు మేరకు ఎస్ ఐ కె..అప్పారావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

హక్కుల సాధన కోసం పోరాటం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

దళితులంతా తమ హక్కులు సాధించేందుకు మరో పోరాటానికి సిద్ధం కావాలని టిడిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొలమూరి ధర్మపాల్ శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా దళితుల జీవన స్థితి గతులలో మార్పులు తీసుకొని వచ్చి వారిని అభివృద్ధి చేయాల్సిన వైసిపి ప్రభుత్వం దళితులకు మాత్రమే కేటాయించిన నిధులను ఇతర కార్యక్రమాలకు మళ్లించడం పై న్యాయస్థానం మండిపడడం వైసిపి ప్రభుత్వానికి సిగ్గు చేట న్నారు. దళితులను మోసం చేసిన వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపి దళితుల సత్తా చాటడానికి వారంతా సిద్ధంగా వున్నారని హెచ్చరించారు.

గర్భిణులకు పౌష్టికాహారం

ప్రజాశక్తి - ఆలమూరు

చెముడులంకలో 5వ అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు, బాలింతలకు, పిల్లలకు పౌష్టికాహారాన్ని వైసిపి మండల కన్వీనర్, సర్పంచ్ తమ్మన శ్రీనివాస్ చేతుల మీదుగా శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసిపి గ్రామ అధ్యక్షుడు దొండపాటి వెంకటేశ్వరరావు తదితరులుపాల్గొన్నారు.